శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోండి

- మాజీ మంత్రి పెద్దిరెడ్డి

నెల్లూరు క్రైమ్, మార్చి 16, ప్రభాతవార్త వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్న కూటమి ప్రభుత్వం, అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు సెంట్రల్ జైలులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఇతర వైసిపి నాయకులతో కలిసి ఆయన సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుందని విమర్శించారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి రెండు ఏళ్ళుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. హత్య కేసులో అసలైన నేరస్థులను వదిలిపెట్టి పిన్నెల్లి, ఆయన సోదరుడుపై అక్రమ కేసు మోపారని,గతంలో ఎస్పీ సైతం ఈ హత్య కేసులో వారికి సంబంధం లేదు అని చెప్పారని గుర్తు చేశారు. 96 రోజుల నుండి పిన్నెల్లి సోదరులు జైలు జీవితం అనుభవిస్తున్నారని, పిన్నెలి ఆరోగ్యం క్షీణించిందన్నారు. ఛార్జ్ షీట్ వేసి 90 రోజులు పైన అయినా బైయిల్ రాలేదని అన్నారు. ఈ దుశ్చర్యకు తగిన ప్రతిఫలం చంద్రబాబు, లోకేష్ అనుభవిస్తారని ధ్వజమెత్తారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు, రేపు వైయస్ఆర్ సీపీ అధికారంలోకి వస్తే, ఇలాంటి చర్యలే పునరావృతం అవుతాయని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, ఆనం విజయ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, మార్చి 16, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 752 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 62.854 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 200, ఎన్ఎఫ్సికి 700, పెన్నా డెల్టా 0 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.445 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

ఆత్మకూరులో ఘనంగా అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు

ఆత్మకూరు, మార్చి 16, ప్రభాతవార్త: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఆత్మకూరులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఆర్యవైశ్య ప్రధానవీధి నుండి ప్రారంభించిన ర్యాలీలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య ప్రధానవీధి లోని హనుమాన్ జంక్షన్ నుండి ర్యాలీగా బయలుదేరి సత్రం సెంటర్‌వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సత్రం సెంటర్‌లో ఉన్న శ్రీపొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి "ఆనం" అమరావతిలో అమరజీవి విగ్రహావిష్కరణ కార్యక్రమం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని ప్రత్యక్షప్రసారాన్ని ఆత్మకూరు నుంచి మంత్రి ఆనం వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని , తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే లక్ష్యంతో 58రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేఉపట్టిన మహనీయుడని, తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలుగు ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన పోరాట యోధుడని, భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన దూరదృష్టిగల మహనీయుడని, అమరజీవి త్యాగఫలితంగానే నేడు మనందరం ఆనందంగా జీవిస్తున్నామన్నారు. అమరజీవి త్యాగాలకు గుర్తుగా అమరావతిలో 58అడుగుల విగ్రహం స్మృతివనాన్ని సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. అమరజీవి త్యాగాలను గౌరవిస్తూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను నిర్వహించిందన్నారు. ఆత్మకూరు పట్టణంలో

నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారిపై మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు, నందమూరి తారకరామారావు విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్ తరాలకు మహనీయుల త్యాగాలు, భారతదేశ ఔన్నత్యం తెలియజేసేలా ఆత్మకూరులో త్యాగమూర్తుల విగ్రహాలను ప్రతిష్టిస్తామన్నారు. మరో ఆరు నెలల్లో నాలుగు లైన్ల రహదారిని పూర్తిచేసి ఆత్మకూరును అన్ని విధాలా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి చూపిన సన్మార్గంలో నడుద్దామని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. అనంతరం ఆత్మకూరు పట్టణానికి చెందిన వివిధరంగాల్లో విశిష్ట సేవలందించిన 12మంది ఆర్యవైశ్య ప్రముఖులను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ నేతలు, స్థానిక ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

సెన్సెస్ ఆఫ్ ఇండియా 2027పై సమీక్ష

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 16 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో స్వర్ణ గ్రామస్వర్ణవార్డు అదనపు కమిషనర్ హిమబిందు సెన్సస్ ఆఫ్ ఇండియా 2027పై సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ సరిగా నిర్వహించాలని, బౌండరీల ప్రకారం ఎక్స్ఎల్‌పార్మెట్ మ్యాప్ సీటు సిఎం అప్లికేషన్స్ ద్వారా డిజిటల్ లాంగిట్యూడ్ లాగిట్యూడ్ మ్యాప్ కనపరచమని సూచించారు. ఒక వార్డుకు 20నుంచి 65ఎన్యుమరేషన్ బ్లాక్ ఉండవచ్చునని తరువాత మీటింగ్ నాటికి హోస్‌హోల్డ్ బ్లాక్ రికార్డ్స్ రెడీ చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషణ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నిర్దేశాల మేరకు డిజిటల్ వర్క్ పూర్తి చేయాలని అదనపు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిటి ప్లానర్ ఇన్‌చార్జ్ రఘునాథరావు, టిపిఒ సతీష్, టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ టెక్నికల్ టీం పాల్గొన్నారు.

విశాఖపట్టణం సదస్సులో కమిషనర్ వై.ఓ.నందన్

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 16 ప్రభాతవార్త : హడ్కో ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో రెండు రోజులుపాటు జరుగుతున్న ఫస్ట్ రీజనల్ వర్క్‌షాపు ఆఫ్ అర్బన్ ఇన్వెస్ట్‌విండో (యుఐడబ్ల్యుఐఎస్) సదస్సుకు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ సోమవారం హాజరయ్యారు. సదస్సులో అన్‌లాకింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గ్రోత్ అండ్ ఫైనాన్సింగ్ ఇన్ టైర్‌టు, టైర్ త్రీ సిటీస్ అన్న అంశంపై వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ప్రినిధులు అవగాహన కల్పించారు. సదస్సులో హడ్కో ఛైర్మెన్ సంజయ్ కులశ్రేష్ట న్యూఢీల్లీ హడ్కో రీజనల్ మేనేజర్ మూర్తి, విజయవాడ ఇతర అధికారులతో కలసి నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ పాల్గొన్నారు.

కార్పోరేషన్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేధిక

అర్జీలు స్వీకరించిన మేయర్ అదనపు కమిషనర్

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 16 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేధికలో నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాల అదనపు కమిషనర్ హిమబిందులు పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందుకొన్న పిరాయదులను సంబంధిత విభాగాలకు బదిలీ చేసి నిర్దేశించిన సమయంలోపు సమస్యలను శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేధికలో విభాగాల వారీగా టిడ్కో హౌసింగ్ 13, టౌన్‌ప్లానింగ్ 12, రెవిన్యూ 7, ఇంజనీరింగ్ 6, పబ్లిక్‌హెల్త్ 1, పెన్షన్ 1 అకౌంట్ సెక్షన్ 2, సిసెక్షన్ 1, మొత్తం 43 అర్జీలను సిపిఎం ద్వారా పార్టీ ఆధ్వర్యంలో వివిధ సస్యలకు సంబంధించిన 319పిర్యాదులను అదనపు కమిషనర్ స్వీకరించారు. ఈకార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటి కమిషనర్ చెన్నుడు, టౌన్‌ప్లానింగ్ సిపి రఘునాధరావు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతుజానీ, ఈఈ శేషగిరిరావు, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ దినేష్; అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన పది పబ్లిక్ పరీక్షలు

- పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా

నెల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త–విద్య : సోమవారం జిల్లా వ్యాప్తంగా 175 పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రశాంతగా ప్రారంభమైయ్యాయి. పరీక్షలు నిర్వహిస్తున్న నగరంలోని స్థానిక సంతపేటలోని సెయింట్ జోసఫ్ కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ హిమాన్షుశుక్లా తనిఖీచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు పరీక్షలను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఏటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవాలన్నారు. అవకతవకలను పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు మాట్లాడుతు తొలిరోజు పరీక్షల్లో 28131మంది విద్యార్థులు పాల్గొనాల్సి ఉండగా 27871మంది హాజరైయ్యారని, 260మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారని పేర్కొన్నారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు అత్యధికంగాస్క్వాడ్‌బృందాలను వినియోగించుకున్నామని, ఇందులో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 5 కేంద్రాలు, డిఎల్ఓలు 07 కేంద్రాలను తానే స్వయంగా 5 కేంద్రాలను తనిఖీచేయటం జరిగిందన్నారు. బోర్డు ఆదేశాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్నీచర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అన్నీ శాఖలను సమన్వయ పరుచుకుని ఎటువంటి అసౌకర్యాలు కలుకుండా చూస్తున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎటుంటి అవకతవకలను పాల్పడా క్రిమినల్ కేసులు నమెదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నెలకు 12 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 16, ప్రభాతవార్త ప్రతి జిల్లా అధికారి నెలకు 12 రోజులు క్షేత్ర స్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర విచారణ చేపట్టి ఎప్పటికప్పుడు తగిన నివేదికలు సమర్పించాలని ఆయన సూచించారు. ప్రజా స్పందన తెలియ చేయాలన్నారు.

అత్యంత భక్తి శ్రద్దల నడుమ ప్రదోషకాల వృషభార్చన

బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి, కామాక్షితాయి సన్నిధిలో జగద్గురు కంచి కామకోటి పీఠాదిపతి స్వామి దివ్య ఆశీస్సులతో సోమవారం సాయింత్రం బహుళ త్రయోదశి సందర్బంగా నందీశ్వరునికి ప్రదోషకాల వృషభార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున నందీశ్వరుడ్ని, శ్రీమల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని తరించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

అమరాజీవి త్యాగాలు... తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 16, ప్రభాతవార్త అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగాలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండు సెంటర్‌లోని పొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహానికి కలెక్టర్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాతో పొట్టిశ్రీరాములు బంధం విడదీయరానిదన్నారు. పొట్టిశ్రీరాములు త్యాగాన్ని యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎప్పటికి మరువరన్నారు. శ్రీరాములు దూరదృష్టితో తీసుకున్న నిర్ణయం దేశంలో నూతన రాష్ట్రాల ఏర్పాటుకు బీజం వేసిందన్న కలెక్టర్, ఆ మహనీయుని ఆలోచనతో నేడు ప్రభుత్వ పరిపాలన సులభతరం అయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అమరావతిలో 58అడుగుల విగ్రహాన్ని నేడు సీఎం ఆవిష్కరిస్తున్నారని, అన్ని మండల కేంద్రాలు, డివిజన్ కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమం వీక్షించే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ పొట్టిశ్రీరాములు ఆశయసాధనకు కృషిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు మద్రాసులో జన్మించినప్పటికీ వారి కుటుంబ మూలాలు నెల్లూరుజిల్లా జువ్వలదిన్నె గ్రామంలో అనుబంధం కలిగి వున్నాయన్నారు. జువ్వలదిన్నె గ్రామాన్ని పొట్టిశ్రీరాములు జ్ఞాపకార్థకం పొట్టిశ్రీరాములు మెమోరియల్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో రోడ్లు, భవనాలు, బ్రిడ్జిలను పూర్తిచేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. పొట్టిశ్రీరాములు త్యాగస్ఫూర్తి, నిబద్ధత నేటి తరాలకు ప్రేరణగా నిలుస్తుందని బీద అన్నారు. ప్రతిఒక్కరూ పొట్టిశ్రీరాములు త్యాగాన్ని గౌరవిస్తూ, వారు చూపిన సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, అర్బన్ తహశీల్దారు షఫీమాలిక్, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి 4 ఫిర్యాదులు

నెల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త – వైద్యం నెల్లూరులోని విద్యుత్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని డివిజన్ల నుండి మొత్తం 4 ఫిర్యాదులు అందినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. ఈ ఫిర్యాదులు ముఖ్యంగా రోడ్డు వేసిన కారణంగా బిల్లింగ్ సమస్య, త్రీపేష్ కన్వర్షన్, లో ఓల్టేజి సమస్యలు, వ్యవసాయ నూతన సర్వీసులు, గృహ విద్యుత్ సర్వీసులకు లైటిల్ ట్రాన్స్ ఫర్ తదితర అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయని వివరించారు. అందిన ప్రతి ఫిర్యాదును చాలా సీరియస్‌గా తీసుకొని, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు వెంటనే తెలియజేసి, సమస్యల రెక్టిఫికేషన్ పూర్తి చేసి అనంతరం ఫొటోతో సహా నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం దయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టౌన్) శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్లు తిరుపతయ్య, నరసింహారావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త అన్నదాత సుఖీభవ కార్యక్రమం విజయవంతం అయిందని రైతుల ఎంతో సంతోషంగా ఉన్నారని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 20 వేల రూపాయలు నగదు రైతు అకౌంట్లో జమ చేయడం జరిగిందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు తీసుకున్న రైతుల వద్దకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెళ్లి ప్రభుత్వ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ నగదు రైతు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు ముందు చెప్పిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. స్థానికులు కొన్ని సమస్యలు తెలియజేశారని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, మట్టం మురళి, ఇందుకూరు లక్ష్మణ్ రెడ్డి, యారమాపు హేమ కుమార్ రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, శివ కుమార్, భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పట్టాభి రెడ్డి, అల్లం కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోపు అర్జీల పరిష్కారం

- పరిష్కార వేదిక 357 అర్జీలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 16, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిప్యూటి కలక్టర్ మురళి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధకారి శ్రీధర్ రెడ్డి, డి.పి.ఒ వసుమతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కృష్ణ కుమార్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రాధాన్యత రంగాలు, ప్రతి జిల్లా అధికారి నెలకు 12 రోజులు క్షత్ర స్థాయిలో అన్ని గ్రామాలు పర్యటించాలని ఆయన అన్నారు. పర్యటన సందర్భగా ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర విచారణ చేపట్టి ఎప్పటికప్పుడు తగిన నివేదికలు సమర్పించాలని ఆయన సూచించారు. ప్రజా స్పందన తెలియచేయాలనారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీల స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగు నీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. తొలుత సదరు ఏర్పాటులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బంది తగు సూచనలు సలహాలు అందించి పిర్యాదు దారులను ఎక్కువ సేపు నిలబడనీయక వారికి అవసరమైన అన్ని పనులను సజావుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు. తొలుత అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు.

విజిలెన్స్ దాడుల్లో 151 రేషన్ బస్తాలు స్వాధీనం

కావలి, మార్చి 16 ప్రభాతవార్త : పట్టణంలో రేషన్‌బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి 151బస్తాల రేషన్‌బియ్యాన్ని సోమవారం స్వాధీనం చేసుకున్నారు. స్థానిక జెండాచెట్టు సెంటర్ సెంటర్‌లో తోమటివారి వీధిలో గౌస్‌బాషా అనే వ్యక్తి ఓ ఇంటిలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా3 నిల్వ ఉంచినట్లు సమాచారం రావడతో అధికారులు దాడులు చేసి నిల్వ ఉంచిన 151 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు. స్వాధీనం చేసుకొన్న బియ్యాన్ని ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల రెండు నెలల కాలంలోనే విజిలెన్స్ అధికారులు సుమారు 1000బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకొన్నట్లు సమాచారం. ఇలా అక్రమ నిల్వలపై దాడిచేసి కఠినచర్యలు తీసుకొంటామని అదికారులు తెలిపారు.

చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం

- జిల్లా ఎస్.పి. అజిత వేజెండ్ల

నెల్లూరు క్రైం, మార్చి 16, ప్రభాతవార్త జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఖిప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 140 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆమె ఆదేశించారు. కావలి టౌన్‌కు చెందిన మహిళ, తన కొడుకు సాయివినయ్ జాబ్ నిమిత్తం స్నేహితులతో కలిసి వెళ్ళినట్లు కాని ఇంతవరకు తిరిగి రాలేదని, ఈ విషయమై కావలి ఒకటో పట్టణ స్టేషన్లో 2023లో కేసు నమోదైనట్టు తన కుమారుని ఆచూకీ కనుగొని న్యాయం జరిగించమని పిర్యాది కోరారు. నెల్లూరు రూరల్ స్టేషన్ పరిధికి చెందిన మహిళా, తన అత్త మామలు తనని వేదిస్తున్నట్లు తన భర్త చెడు వ్యసనాలకి బానిసై మానసికంగా శారీరకంగా తనని వేదిస్తున్నట్లు విచారించి తగిన న్యాయం చేయమని పిర్యాది కోరారు. వేదాయపాలెం పీఎస్ పరిధికి చెందిన మహిళను వెంకట్ అనే వ్యక్తి తన వ్యక్తిగత ఫోటోలు,వీడియోలు తన దగ్గర పెట్టుకొని తనని బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు చేడుగా ప్రవర్తిస్తున్నట్లు, మాట్లాడుతున్నట్లు చంపుతానని బెదిరిస్తున్నట్లు విచారించి తగిన న్యాయం పిర్యాది కోరారు. చిన్న బజార్ పిఎస్ పరిధికి చెందిన వ్యక్తి, నెల్లూరు నగరంలోని విగిళి నగర్ కు చెందిన రమేష్ అనే వ్యక్తి పిర్యాది దగ్గర రూ.4,80,000లు తీసుకొని జాబ్ ఇప్పిస్తానని చెప్పి జాబ్ ఇప్పించకుండా నిర్లక్ష్యం చేసినట్టు తనతో పాటు ఇంకొంతమందిని కూడా రమేష్ అనే వ్యక్తి మోసం చేసినట్టు, విచారించి తగిన న్యాయం చేయమని పిర్యాది కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, టౌన్ ఎఎస్పీ దీక్ష, ఎస్బి డీఎస్పీ శ్రీనివాస రావు, నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస రావు, కావలి డీఎస్పీ శ్రీధర్, ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్, మహిళా స్టేషన్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐ సుబ్బారావు, కంట్రోల్ రూమ్ సీఐ భక్తవత్సల్ రెడ్డి, ఎస్‌బి2 సీఐ శ్రీనివాస రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

చేజర్లలలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

చేజర్ల మార్చి 16 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు సోమవారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో,ఆదూరుపల్లి బస్టాండ్ సెంటర్‌లలో ఉన్నటు వంటి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ముఖ్య అతి ధిగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పువ్వాడి శ్రీనివా సరావు, దేవతిరమేష్, అమరాజ నార్దన్‌రావు, దేవతి సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

సంగంలో ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

సంగం మార్చి 16 ప్రభాతవార్త : మండలకేంద్రమైన తహసిల్దారు కార్యాలయం ఆవరణంలో ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు.పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేకును కట్ చేసిఅందరికి పంచిపెట్టారు.ఆర్యవైశ్యనాయకులు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం 58 అడుగులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహారం ఏర్పాటు చేయడం గర్వకారణమని ప్రశం సించారు.ఆర్యవైశ్య నాయకులు గునుపూడి గిరి, మల్లికార్జున,రామారావు పలువురు ఆర్యవైశ్యనాయకులు పాల్గొన్నారు.

నేడు అన్నారెడ్డిపాలెంకి మంత్రి ఆనం రాక

సంగం మార్చి 16 ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈనెల 17 వ తేది మంగళవారం అన్నారెడ్డిపాళెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం నుండి తెలియజేశారు. ఉదయం 10 గంటలకు రైతన్న... మీకోసం కార్యక్రమంలో పాల్గొని " మీభూమి – మీ హక్కు " పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు పంపీణి చేస్తారు. అనంతరం అన్నారెడ్డిపాళెంలో 36 లక్షల రూపాయాలతో గ్రామ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. జలజీవన్ మిషన్ కింద 69 లక్షల తో తాగునీటి పథకం,పల్లిపాళెంలో 31 లక్షలతో అంతర్గత పైపు లైన్లతో తాగునీటి పథకాలకు శంకుస్థాపన చేస్తారు. 5 లక్షలతో పల్లిపాళెం వినాయకస్వామి ఆలయ ప్రహరీగోడ నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. 8.5 లక్షలతో నిర్మించిన కల్వర్ట్ ప్రారంభిస్తారు. 9 లక్షలతో సచివాలయం సిసిరోడ్లు,9 లక్షలతో అరుంధతీయవాడలో నిర్మించిన సిసిరోడ్ల ప్రారంబోత్సవాలు చేస్తారని తెలిపారు. టిడిపినాయకులు,కార్యకర్తలు,బిజెపి,జనసేన నాయకులు పాల్గోనాలని వారు పిలుపునిచ్చారు.

అదానీ పోర్టు సహకారంతో గ్రామీణ మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ

ముత్తుకూరు, మార్చి 16, ప్రభాతవార్త : మహిళా సాధికారత కార్యక్రమాలలో భాగంగా, అదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ (ఎఎస్డిసి) ముత్తుకూరులోని సిం హాద్రి నగర్‌లో 40 మంది మహిళల కోసం స్వయం ఉపాధి టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ సహకారంతో ఏఎస్డీసీ ఇప్పటికే కృష్ణపట్నం, చలివేంద్ర, రెండు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. టైలరింగ్‌తో పాటు కుట్టు శిక్షణ ఇచ్చి గ్రామీణ మహిళలను స్వయం ఉపాధి కల్పించే దిశగా ఎకెపిఎల్ ప్రాజెక్ట్ ప్రభావిత, పరిసర ప్రాంతాల గ్రామాలలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ విలువైన మార్గదర్శకత్వంలో గ్రామీణ మహిళల నైపుణ్య అభివృద్ధి జరుగుతోంది. కృష్ణపట్నం సైట్లో నైపుణ్య అభివృద్ధి యొక్క పంచవర్ష ప్రణాళిక ప్రకారం, 5000 మంది గ్రామీణ యువత మరియు మహిళలు, 5000 మంది వివిధ నైపుణ్య వ్యాపారంలో నైపుణ్యం పొందుతారని తద్వారా వారు ఉపాధి పొందుతారని తెలిపారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ యొక్క సిఎస్ఆర్ కింద, గ్రామీణ యువత మరియు మహిళల ఇంటి వద్ద నైపుణ్య శిక్షణను అందించడానికి వరుసగా కృష్ణపట్నం, సింహాద్రి నగర్, చలివెంద్రంతో పాటు గుమ్మలదిబ్బ వద్ద మొత్తం 4 ప్రాంతాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రంజాన్ తోఫా కార్యక్రమం నిర్వహణ

తోటపల్లి గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త: మండలంలోని సౌత్ ఆములూరు గ్రామంలో సోమవారం ముస్లిం సోదరుల కోసం రంజాన్ తోఫా కార్యక్రమ నిర్వహించారు. వైకాపా యువ నాయకులు వేముల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైకాపా సీనియర్ నాయకులు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా చెరుకూరు శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా సౌత్ ఆములూరు గ్రామానికి చెందిన ముస్లిం సోదరుల గ్రామంలోని అందరి కుటుంబాలకు రంజాన్ కానుకలను అందజేశారు. అనంతరం శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది అని తెలిపారు. సమాజంలో అన్ని మతాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో జీవించాలనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని అన్నారు.షేక్ షాన్ భాషా,షేక్ జాకీర్,బాబు,కాసిఫ్,ఆశిఫ్,షేక్‌బాబులు, షేక్ అమీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నాం

– మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు,మార్చి16,ప్రభాతవార్త:ఆత్మకూరు పట్ట ణాభివృద్ధికి రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనా రాయణరెడ్డి సోమవారం ఆకస్మికంగా పలు ప్రాంతాలను పరిశీలించారు. పట్టణాన్ని ప్రణాళి కాబ ద్ధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో క్రీడా ప్రాంగ ణం, నగరవనం, బిసిబాలికల రెసిడెన్షియల్ పాం శాల భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను అధికారుతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న క్రీడా ప్రాంగణం విస్తరణ కోసం మరో 10ఎకరాల అదనపుస్థల సేకరణకు సంబంధించి మంత్రి స్థలాన్ని పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అలాగే నగరవనం అభివృద్ధికోసం నేషనల్ హైవే నుండి అప్రోచ్ రహదారి ఏర్పాటు చేయడానికి అనువైన ప్రాంతాలను పరిశీలించారు. అదేవిధంగా బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశల శాశ్వత భవనాల నిర్మాణలకోసం అనువైన స్థలాన్ని గుర్తించేందుకు అధికారులతో కలిసి పరిశీలించి త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు విద్య, క్రీడలు, పర్యావరణ అభివృద్ధికి ప్రాధాన్య తనిస్తున్నామన్నారు. మోడల్ రహదారిగా ఆత్మకూరు బైపాస్ రోడ్డు ఇప్పటికే ఆత్మకూరు బైపాస్ రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని మరో ఆరునెలల్లో ఆత్మకూరుకు అద్భుతమైన రహదారిని అందిస్తామని మంత్రి ఆనం పేర్కొన్నారు. రహదారిని బ్యూటిఫికేషన్ ,సెంట్రల్ లైటింగ్ వంటి ఆధునిక హంగులతో మోడల్ రహదారిగా అభివృద్ధి చేస్తున్నా మన్నారు. అనంతరం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించి అభివృద్ధి కార్యక్ర మాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిడిముసలిలో రైతులకు ధాన్యం కొనుగోళ్లపై అవగాహన సదస్సు

ఇందుకూరుపేట, మార్చి 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని నిడిముసలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు ధాన్యం కొనుగోలు పక్రియపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాల గురించి వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక నాయకులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు పవన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రైతు సేవా కేంద్రాల ద్వారా మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడిముసలి పీఏసీఎస్ చైర్మన్ చిరమణ వినీల్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చెంచు కిషోర్‌బాబు, మండల రెవెన్యూ ఆఫీసర్ మురళి, ఇన్‌చార్జి ఏడీఏ రఘునాథరెడ్డి, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, చిరమణ సుధాకర్‌రెడ్డి, కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, చిల్లకూరు రాజిరెడ్డి, గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

గ్రంధాలయంలో ఘనంగా శ్రీ పోట్టి శ్రీరాముల జయంతి వేడుకలు

రాపూరు, మార్చి 16 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ గ్రంధాలయంలో సోమవారం అమరజీవి పోట్టి శ్రీరాముల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా గ్రంధాలయాధికారి అంజయ్య పొట్టి శ్రీరాముల చిత్ర పఠానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ నిరాహర దీక్ష గురించి తెలియ చేశారు.గ్రంధాలయ సహాయకుడు వెంకటేశ్వర్లు, పలవురు పాఠకులు వున్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అమరజీవి జయంతి ఉత్సవాలు

వింజమూరు, మార్చి 16,ప్రభాతవార్త : అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలను వింజ మూరులో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘ సభ్యులు, తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డిలు మాట్లాడుతూ అమరజీవి ప్రత్యేకంగా తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం ఉండాలని ఉద్దేశంతో 58 రోజులు మద్రాసులోని బులుసు సాంబమూర్తి స్వగృహంలో నిరాహార దీక్ష జరిపి చివరికి తన ప్రాణాన్ని బలిదానం చేసిన మహానాయకుడని తెలిపారు. ఆయన బలిదానంతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని వారు తెలిపారు. అట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయన త్యాగానికి చిహ్నంగా మన రాజధాని అయిన అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఆయన తెలుగు ప్రజలకు ఎంతో సేవ చేశారని వారు తెలిపారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అనేక సార్లు జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. ఆయన యొక్క జయంతి వేడుకలు జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గువ్వల కృష్ణారెడ్డి, మద్దూరి రాజగోపాల్‌రెడ్డి, కోదూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, గంగిశెట్టి హజరత్తయ్య, గంగిశెట్టి సుధాకర్, కటకం ప్రసన్న కుమార్, కొండ వెంకట సుధీర్, తన్నీరు కృష్ణయ్య, చవల సత్యనారాయణ, దిద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, దేవత మధు, షేగు వెంకట సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

సొసైటీలో ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

వింజమూరు, మార్చి 16, ప్రభాతవార్త : వింజమూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ సీఈఓ మేకల రమణయ్యతో కలిసి అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి నెల్లూరు జిల్లాకు చెందిన వాడు కావడం మన గర్వకారణం ఆయన భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని బలిదానం చేసిన మహనీయుడు అన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష కొనసాగించి రాష్ట్రాన్ని అందించిన మహానుభావుడన్నారు. ఆయన మన రాష్ట్రాన్ని సేవలకు గుర్తుగా మన జిల్లాకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేయడం గొప్ప విషయం అన్నారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలు జరుపుకోవడం మనందరి అదృష్టమన్నారు. ఆయన ఆశయాలను పాటించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఎం.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

కలువాయిలో ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

కలువాయి మార్చి 17 ప్రభాతవార్త : కలువాయిలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి మెయిన్ పాఠశాల నందు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 40 మంది విద్యార్దుల కునోటి పుస్తకాలు తదితర విద్యా సామాగ్రిని అందజేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో కలువాయి వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ పువ్వాడి రాధమ్మ , కార్యదర్శి కొనపర్తి సురేంద్రబాబు, ఇంటర్ నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పువ్వాడి వెంకట కృష్ణయ్య, ఆత్మకూరు హరిష్ పాల్గొన్నారు. అదేవిధంగా కలువాయిలోని నాయిబ్రాహ్మణ కాలనీలో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల నందు సోమవారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిట్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి మాజీ ఎంఇఒ కామిశెట్టి శ్రీనివాసులు పాల్గోని పాఠశాలకు మైక్ సెట్‌ను బహుకరించారు. విద్యార్దులకు తిను బండారాలు అంద జేశారు. వీటితోపాటు విశ్రాంత ఉపాధ్యాయులు వజ్రాల శ్రీనివాసులు,సోమిశెట్టి గురు బ్రహ్మేశ్వరరావు, బి.య్యపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంచాయితీలో చెత్త సేకరణ రిక్షాలు పంపీణి

సీతారామపురం మార్చి 17 ప్రభాతవార్త : పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా గ్రామాలలో చెత్తను స్వీకరించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్త సేకరణ రిక్షాలను సోమవారం ఎంపిడిఒ వై శివప్రసా ద్‌రావు స్ధానిక మండల పరిషత్ కార్యాల యం ఆవరణంలో పారిశుద్ధ్య కార్మికులకు అందిం చారు. సింగా రెడ్డిపల్లి పంచాయితీకి 2 రిక్షాలు, బసినేనిపల్లి పంచాయితీకి 2 రిక్షాలను మిగిలిన అన్ని పంచాయితీలకు ఒక్కోక్కటి చొప్పున చెత్త సేకరణ రిక్షాలను అందించారు. అంతే కాకుండా చెత్తడబ్బాలను అందించారు.

సాగు భూములకు పట్టాలు ఇప్పించండి

– అంకులపాటూరు గ్రామస్తులు ఇంచార్జ్ తహశీల్దార్‌కు వినతి

చిల్లకూరు, మార్చి 16, ప్రభాతవార్త : చిల్లకూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఎన్నో ఏళ్ళుగా తాము సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు ఇప్పించాలని అంకులపాటూరు గ్రామ స్తులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇంచార్జ్ తాసిల్దార్ జ్యోతికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అంకులపాటూరులో 500 పేద కుటుంబాల వారు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని పట్టాలు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నారని తెలిపారు. గతంలో దీనిపై హైకోర్టు విచారించి పట్టాలు మంజూరు చేయాలని ఆదేశించిందని ఆయన ఇప్పటి వరకు పట్టాలు మంజూరు చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పులి వజ్రమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు గండి కోట మధు, గూడూరు సీఐటియు అధ్యక్షులు పామంజి మణి మాట్లాడుతూ రాష్ట్ర ంలో గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, వైసిపి ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి వాడుకున్నారని ఎద్దేవా చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైములు పరిష్కారానికి నోచుకోకుండా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలిపారు. పెండింగ్ క్లైములును వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే చాలా ప్రమాదాలలో చాలామంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు ఇప్పటి వరకు అందలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.డి.రఫీ, జిలానీ భాషా, సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, ఎంబేటి చంద్రయ్య, శంకర్ రెడ్డి, బాబు, నాగేంద్ర, లక్ష్యయ్య, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

2013లో మంజూరు చేసిన ఇంటి నివేశన స్థలాల ఆక్రమణ

రాపూరు, మార్చి 16 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని మద్దెలమడుగు సెంటర్‌లో సర్వే నెం. 1080లో జూన్ 19 2013లో ఒక్కొక్కరికి 3 సెంట్లు చొప్పున 8 మందికి పట్టాలు అప్పటి తహశిల్దార్ బషీర్ పి.సీలు పంపిణీ చేశారు. అయితే ఈ నివేశన స్థలాలను మరోకరు ఆక్రమించుకోని దౌర్జన్యం చేస్తున్నట్లు భాదితులు వాపోతున్నారు. ఈ విషయమై ఎన్ని సార్లు రెవెన్యూ అధికారులకు తెలిపినా వారు ఇక్కడ విచారణ నిర్వహించి నివేశన స్థలాలు ఆక్రమణ విషయాన్ని నిర్ధారించారు. అయితే ఆక్రమణ దారుని నుండి ఈ స్థలాన్ని విడిపించి తమకు కేటాయించాలని ఎన్ని సార్లు అర్జీలు సమర్పించినా దీనిపై అధికారులు స్పందించడం లేదని వారు వాపోతున్నారు. ఈ క్రమంలో ఈ నివేశన స్థలాన్ని వేరోకరికి విక్రయించేదుకు ఆక్రమణ దారుడు సిద్ధమైనట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమ నివేశన స్థలాలను తమకు అప్పగించాలని వారు కోరుతున్నారు.

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

– ఈనెల 16 నుంచి ఏప్రిల్ 29 వరకు గాలికుంటు వ్యాధి టీకాలు

నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 16, ప్రభాతవార్త : పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరక్టర్ టి.సోమయ్య పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరు అర్బన్ పరిధిలోని పొర్లుకట్ట ప్రాంతంలో పశువ్యాధి నియంత్రణ పథకం పోస్టర్‌ను ఆవి ష్కరించి టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంబి ంచారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గాలికుం టు వ్యాధి టీకాలు వేయిద్దాం, పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముమ్మరంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పశువులకు తీవ్ర జ్వరం, నోటీ నుండి చొంగ, గిట్టల మధ్య పుండ్లు, చిన్నపాటి ఎండకు రొప్పడం, చూడి పశువులు ఈసుకపోవడం వాటి వల్ల నష్టాల గురించి వివరించారు. ఇలాంటివన్నీ గాలికుంటు వ్యాధి టీకాల ద్వారా నయం అవుతాయని వెల్లడించారు. మగ పశువుల్లో పని సామర్థ్యం పెంచడం, దూడల్లో మరణాలను తగ్గించడం, పశువుల ఆరోగ్యంగా ఎదగడానికి గాలికుంటు వ్యాది టీకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నాలుగు మాసాలు నిండిన పశువులన్నింటికి గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని సూచించారు. పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 29వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పశువైద్యులు నగరంలో మూడు బృందాలుగా ఏర్పడి టీకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాల ఉత్పత్తిని పెంచుతూ ఆదాయం పెరగడం ద్వారా రాష్ట్ర జీడీపీని పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ జి.కృష్ణమూర్తి, ఎం.అరుణ, పి.శ్రీనివాసులు, రాంప్రకాష్‌రెడ్డి, సౌజన్య, జూనియర్ వెటర్నఈ డాక్టర్లు స్వర్ణలత, ప్రశాంత్ సింగ్, వెటర్నరీ పాలి క్లినిక్ సిబ్బంది, పశుపో షకులు పాల్గొన్నారు.

100శాతం ఇంటి పన్నులు వసూళ్లు లక్ష్యం

నెల్లూరు అగ్రికల్చర్ ,మార్చి 16, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ మండలంలోని 18 పంచాయతీలలో 100 శాతం ఇంటి పన్నులు వసూళులన చేసేలా గ్రామ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీవో ఎంవీ రమణమ్మ ఆదేశించారు. నెల్లూరులోనితన కార్యాలయంలో సోమవారం ప్రభాతవార్తతో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలు, పూర్తి స్థాయి ఇంటి పన్నులు సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కార్యదర్శులు పని చేయాలని కోరారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పంచాయతీలలో ఈనెల 18న ఓటర్ల జాబితాను పరిశీలన నిమిత్తం ఉంచడం జరుగుతుందని, అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యంతరాలను తెలియజేయాలన్నారు.

తెలుగుజాతికి పోట్టి శ్రీరాముల చేసిన త్యాగం మరువలేనిది

రాపూరు, మార్చి 16 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట సాధన కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి శ్రీ పోట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని రాపూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి మారెళ్ళ భవాని తెలిపారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యలయంలో శ్రీ పోట్టి శ్రీరాములు 125 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె పోట్టి శ్రీరాములు చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికిన మహనీయుడు శ్రీ పోట్టి శ్రీరాములు అని తెలిపారు. ఆయన చేసిన 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష, ప్రాణ త్యాగంతోనే మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు సోసైటీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి,సోసైటీ సిఇఓ సన్నుబోయిన పెంచల నరసింహం, మండల ప్రజా పరిషత్ కార్యలయం పర్యవేక్షకుడు దశరధరామి రెడ్డి, సీనియర్ సహాయకుడు చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు కొండ్లపూడి రాఘవ రెడ్డి, నాయకులు గంగోడి ఆనంద్,శ్రీపురం రాజా, మండల వ్యవసాధికారి సోమసుందర్, కంప్యూటర్ అసిస్టెంట్ కరుణాకర్ తదితరులున్నారు.

ధాన్యం కోనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర

రాపూరు, మార్చి 16 ప్రభాతవార్త : ధాన్యం కోనుగోలు కేంద్రాలలో రైతులు వారి ధాన్యాన్ని విక్రయించడం ద్వారా వారి పంటకు గిట్టుభాటు ధరను పోందవచ్చని రాపూరు సోసైటీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాపూరులోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారం భించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కోనుగోలు కేంద్రంలో ఒక కేజి వద్దురూ.23.89 పైసలు చోప్పున 75 కిలోల బస్తా రూ. 1791.75 లెక్కన కోనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని వారి ధాన్యానికి మద్దతు ధర పోందాలని కోరారు.రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవాని, సోసైటీ సిఇఓ సన్నుబోయిన పెంచల నరసింహం, మండల వ్యవసాయాధికారి సోమ సుందరం, తిరుపతి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యా క్షుడు కొండ్లపూడి రాఘవ రెడ్డి, నాయకులు దందోలు హరికృష్ణా రెడ్డి, గంగోడి ఆనంద్, శ్రీపురం రాజా, జోరేపల్లి మాజీ సర్పంచ్ ఎల్. వెంకట్రామయ్య, శ్రీపురం రాజా పలువురు రైతులు వున్నారు.

అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టండి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 16, ప్రభాతవార్త : రాపూరు మండలంలోని సైనాదుపల్లి బీసీ కాలనీలో గంజయి, బెల్ట్ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని వాటిని అడ్డుకోవాలని కోరతూ కాలనీకి చెందిన వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తమ కాలనీలో 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతున్న అధికారులు పట్టిపట నట్లు వ్యవహా రిస్తున్నారని, ఆ అమ్మకాలను వెంటనే అపాలని కోరారు.

పూర్తి చేసిన పక్కా గృహాలు లబ్ధిదారులకు ఇవ్వండి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 16, ప్రభాతవార్త : జిల్లాలో పూర్తి చేసిన పక్కా గృహాలను లబ్దిదారులకు ఇవ్వాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేత మిడతల రమేష్ మాట్లాడుతూ ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి హౌసింగ్ ఆక్రమాలపై దర్యాప్తు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సృజన, చీల ప్రవీణ్, వి. చిట్టిబాబు, ఆదినారాయణ, డాంగే నాయుడు, టీ శ్రీనివాసులు, కంచర్యల నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత నాయకులు కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియచేశారు.

శ్రీపొట్టి శ్రీరాములు త్యాగఫలితం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా

కావలి, మార్చి 16 ప్రభాతవార్త : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాల ఫలితంగా ఆయన జన్మించిన జిల్లాకు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రావన్‌కుమార్ కొనియా డారు. పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా మున్సి పల్ కార్యలయంలో సోమవారం కమిషనర్ ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్ర కోసం 56రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసపల్ డిఈ సాయిరాం ఏఈ ఫైనీ, మేనేజర్ పణికుమార, ఆర్ఐ అలీమ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయంలో అమరజీవి జయంతి

బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో అమరజీవి 125 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ రంతుల్లయ్య అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగు ప్రజలం దరు గుర్తు పెట్టుకోవాల్సిన మహనీ యుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ లో స్వల్ప అగ్నిప్రమాదం

నెల్లూరు క్రైం, మార్చి 16, ప్రభాతవార్త: నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్లో సోమవారం ఉదయం స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రైల్వేస్టేషన్ టికెట్ బుకింగ్ కార్యాలయంలో విద్యుత్ కేబుళ్ళు ఉన్న జంక్షన్ బాక్స్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన బుకింగ్ సిబ్బంది అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం వలన టికెట్స్ బుకింగ్ సేవలకు గంట పాటు అంతరాయం ఏర్ప డినట్లు అధికారులు తెలిపారు.

ఇమామ్ మౌజన్‌లకు విపిఆర్ రంజాన్ తోఫా

అనుమసముద్రంపేట, మార్చి16, ప్రభాతవార్త: ఏఎస్‌పేట మండలంలోని 15మసీదుల్లో ప్రార్ధనలు నిర్వహించే ఇమామ్‌మౌజన్‌లు 30మందికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి(విపిఆర్) రంజాన్‌తోఫా ప్యాకెట్లను సోమవారం మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా పలువురు మైనార్టీ నాయ కుల సమక్షంలో ఏఎస్‌పేటలోని దర్గా ఆవరణలోని మదీనా మసీద్‌లో ఇమామ్‌మౌజన్లకు తోఫా

ప్యాకెట్లను అందజేశారు. తోఫా అందుకున్న ఇమామ్‌మౌజన్‌లు విపిఆర్‌కు , తోఫా అందజేసిన స్థానిక మైనార్టీ నాయ కరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా షబ్బీర్‌బాషా మాట్లాడుతూ ఇమామ్ మౌజన్‌లు పవిత్ర రంజాన్‌మాసంలో నెల మొత్తం ఉపవాసాలతోపాటు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారని, ఆ ఇమామ్‌మౌజన్‌లు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో మన పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈతోఫాను అందించారన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ రహమత్ నవాజ్, సయ్యద్ రఫీ, ఇతర నాయకులు, ముస్లిం సోదరులు, అన్ని మసీదుల ఇమామ్ మౌజన్లు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి

కోట, మార్చి 16 ప్రభాతవార్త : అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని స్థానిక తహశీల్దార్ కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు. పొట్టిశ్రీరాములు చిత్రపటానికి తహశీల్దార్ కె.జయజ యరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ 58 రోజులు ఆమరణ నిరాహార

దీక్ష చేసి రాష్ట్ర అవతరణకు కృషి చేసిన మహనీయుడు పొట్టిశ్రీ రాము లని కొనియాడారు. డిప్యూటి తహశీల్దార్ కె.మల్లికార్జునరావు, విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కోటలో ఆర్యవైశ్య సంఘం నాయ కులు పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

రైతుల సంక్షేమానికి అనేక పథకాలు

కోట, మార్చి 16 ప్రభాతవార్త : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసి తోడ్పాటు అం దిస్తుందని కోట మండల వ్యవసాయాధికారి ఎం. సుచే oద్రప్రసాద్ చెప్పారు. సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో అసిస్టెంట్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతన్నా మీ కోసం కార్య క్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లి రైతులకు వివరిం చాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్రప్రభు

త్వం అంది స్తున్న పథకాలపై పూర్తిస్థాయిలో రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలపై వివరించారు. రోజుకు 90 మంది రైతులను రెండు బృందాలుగా వెళ్లి కలవాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళులు

కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త : కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టిశ్రీరాములు 125 జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ

తహసీల్దార్ బషీర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్, సీనియర్ అసిస్టెంట్లు రమణయ్య, శ్రీనాథ్, గ్రామ రెవెన్యూ అధికారులు నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి పశు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల ప్రాంగణంలో సోమవారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం సంబంధించిన గోడపత్రికను పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య

ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో 7450 పశువులకు, విడవలూరు మండలంలో 9200 పశువులకు ఈ వ్యాధి నిరోధక టీకాలను పాడిరైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ టీకాల కార్యక్రమం ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 29 వరకు కొనసాగుతుందన్నారు. నాలుగు నెలలు వయస్సు దాటిన ప్రతి ఆవు, గేదె జాతి పశువులు తప్పనిసరిగా ఈ వ్యాధి నిరోధక టీకాలను వేసుకోవాలని ఈ సందర్భంగా పాడి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు.

అమరజీవికి ఘన నివాళులు

కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరిoచుకుని ఆ హనీయుని చిత్రప టానికి ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఆయన

మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవత రణకు ఆయన చేసిన త్యాగం నేటికీ అజరామరంగా నిలిచిపోయిందన్నారు. నేటి యువత అటువంటి మహనీయుని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.డిప్యూటీ ఎంపీడీవో సురేష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఉష్యారాణి, జూనియర్ అసిస్టెంట్ రాధ, మండల పరిషత్ ఉద్యోగులు ఉన్నారు.

- గ్రంథాలయంలో అమరజీవికి ఘన నివాళులు

కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో సోమవారం శ్రీ పొట్టిశ్రీరాములు 125 జయంతిని పురస్కరించుకుని ఆ హనీయుని చిత్రపటానికి గ్రంథాలయ లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. భారతి విద్యార్థులకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతి తదితర అంశాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠకులు ఉన్నారు.

గ్రంథాలయంలో అమరజీవికి ఘన నివాళులు

కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో సోమవారం శ్రీ పొట్టిశ్రీరాములు 125 జయం తిని పురస్కరించుకుని ఆ హనీయుని చిత్రపటానికి గ్రంథాలయ లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి పూల మాల వేసి ఘన నివాళు లర్పిoచారు. ఈ సంద ర్భంగా పాఠశాల

ప్రధానో పాధ్యా యురాలు కె. భారతి విద్యార్థులకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతి తదితర అంశాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠకులు ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి

బిట్రగుంట మార్చి 16 ప్రభాతవార్త :బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



అమరజీవి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

కొడవలూరు,మార్చి16 ప్రభాతవార్త: రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిoచారు.ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములుని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన త్యాగం వల్లే నేడు మనకు ప్రత్యేక రాష్ట్రం సిద్దించిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, ఆర్ ఐ హైమావతి, సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు మస్తాన్ బాబు, అశ్విన్,ప్రసన్న మరియు వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మా భూములు మాకు కేటాయించకపోతే ఆత్మహత్యలే శరణ్యం

కావలి, మార్చి 16 ప్రభాతవార్త : మాకు ఇచ్చిన భూములను మాకు కేటయించకపోతే ఆత్మహత్యలే శరణ్యమని రూరల్ మండలంంకు చెందిన చెన్నైపాలెం పొదుపు సంఘాల మహిళలు సోమవారం పెదపట్టపాలెం గ్రామం నందు నిరసన నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాల మహిళలు కాటంగారి నరసమ్మ

ప్రళయకావేరి తిరుపతమ్మ, గంగనగారి రత్నమ్మ, తదితర పొదుపు సంఘాల మహిళలు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలకు పైబడి నందెమ్మపురం గ్రామ సమీపాన 133,99ఎకరాలకు సర్వేనెంబర్ 396నుంచి 402వరకు 150ఎకరాల భూమి సంఘాలకు అప్పట్లో సిఎం చంద్రబాబునాయుడు పసుపు, కుంకుమ కింద కేటాయించడం జరిగిందన్నారు. అడవులను తలపిస్తున్న బూములను కష్టపడి మహిళలు అందరూ సాగుభూమిగా చేసుకొన్నామని తెలిపారు. మాకు ఎలాంటి జీవనాధారం లేదని ఈభూమి జీవనాదారం అన్నారు. ఇలాంటి భూములను కొందరు దొంగ పట్టాలు సృష్టించి తన భూములు అంటూ దౌర్జన్యానికి దిగుతున్నామని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపి, జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర సచివాలయాలకు వెళ్ళి వినతిపత్రాలను అందజేశామన్నారు. సిఎం, డిప్యూటి, మంత్రిలు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అమరజీవి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

కొడవలూరు,మార్చి16 ప్రభాతవార్త: రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి oచారు.ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములుని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన త్యాగం వల్లే నేడు మనకు ప్రత్యేక రాష్ట్రం సిద్దించిందని కొని యాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, ఆర్ ఐ హైమావతి, సీని యర్ జూనియర్ అసిస్టెంట్లు మస్తాన్ బాబు, అశ్విన్,ప్రసన్న మరియు వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మరోసారి కార్యాలయంలో నాగుపాము కలకలం..

విడవలూరు,మార్చి16 ప్రభాతవార్త: తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నాగుపాము కనిపించడంతో ఉద్యోగులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఉదయం కార్యాలయం తెరిచిన కొద్దిసేపటికే, అధికారులు విశ్రాంతి గది లో పాము కనిపించింది. పడగ విప్పి బుసలు కొడుతున్న నాగుపామును చూసి, సిబ్బంది వెంటనే ఆఫీసు నుండి బయటకు పరుగులు తీశారు. కొద్దిసేపు కార్యాలయం ఆవరణలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.గదిలో ఉన్న పాము తిరుగుతున్న సమయంలో కర్ర తల భాగంపై పడిపోవడంతో పాము చనిపోయింది. దీంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. కాగా, కార్యాలయం చుట్టూ పిచ్చిమొక్కలు, చెత్త పేరుకుపోవడం వల్లే పాములు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ప్రజా వేదికలో వెల్లువెత్తిన సమస్యలు

కొడవలూరు,మార్చి16 ప్రభాతవార్త: తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి 5 వినతులు అందాయని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా భూమి విస్తరణం తగ్గిందని, ఇళ్ల పట్టా ఇప్పించాలని, కులం తప్పిదాలు, పట్టా భూమిలో, ప్రభుత్వ భూమి పేరుతో నమోదు

అయినది, పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వడం కొరకు అర్జీలు వచ్చినవి.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొడవలూరు గ్రామానికి చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదును జిల్లా జాయింట్ కలెక్టర్కు తెలపడం జరిగింది. వారి ఆదేశాలు వచ్చినప్పటికీ,ఇల్లు పట్టాలు పథకం వచ్చినప్పుడు మాత్రమే పట్టా ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు.మిగిలిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, పలు శాఖ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కోవూరు మండలంలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని 6 పరీక్షా కేంద్రాల్లో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8.30 గంటలకే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పరీక్ష జరిగే కేంద్రాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏయే రూములో తమ బిడ్డ నెంబర్లు వేశారో తెలుసుకుని ఉత్సాహంగా వారిని కేంద్రంలో వదిలిపెట్టేలా తల్లిదండ్రులు చొరవ చూపారు. మండలంలోని 6 కేంద్రాల వద్ద కోవూరు ఎస్సై ముత్యాలరావు ఆధ్వర్యంలో ఎస్సై ఖదిర్‌బాషా, హెడ్ కానిస్టేబుళ్లు , పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షల సందర్భంగా కేంద్రాల సమీపంలో ఉన్న జెరాక్స్ సెంటర్లను పరీక్షలు పూర్తయ్యే వరకు మూసి వేసేలా చర్యలు తీసుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ పర్యవేక్షణలో ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేశారు.

బుచ్చిలో ఘనంగా అమరజీవి 125 జయంతి

బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చెన్నూరురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 125 జయంతి పురస్కరించుకొని కేకున్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.ఈ సందర్భంగా వాసవీ క్లబ్ నాయకులు మాలేపాటి రవి కుమార్ మాట్లా డుతు రాజదాని అమరావతిలో కూటమి ప్రభుత్వం అమరజీవి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. జోన్ చైర్మన్ మాలేపాటి రవికుమార్,పాస్టు ప్రెసిడెంట్ కారం శెట్టి

ప్రసాద్ గాదంశెట్టి శ్రీనివాసులు, ప్రెసిడెంట్ కనిగెలువుల విశ్వనాద్, సెక్రటరీ కాకుమాని రవితేజ, ట్రెజరర్ చిన్ని వెంకట సుబ్బారావు, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్యులచే శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

పొదలకూరు, మార్చి 16, ప్రభాతవార్త : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా పొదలకూరు బస్టాండ్ దగ్గర ఉన్న శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పొదలకూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు లైన్స్ క్లబ్ సభ్యులు వాణిజ్య సంఘం సోదరులు అందరూ కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ

కార్యక్రమంలో ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా రూరల్ యువజన విభాగం అధ్యక్షులు రాజా సురేంద్ర, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఆకులూరు మధుసూదన్, పొదలకూరు మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తన్నీరు సురేష్ బాబు, పొదలకూరు మండలం యువజన సంఘం విభాగం అధ్యక్షులు పైడా కామేశ్వరరావు గారు, పొదలకూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుర్రం మీరా మధుగారు, రాచపూటి ధనంజయ, కృష్ణం రమణయ్య, కేసర్ల రవికుమార్, ఆకులూరి విజయ కుమార్, గుర్రం దొరసానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఆటో

- ఓ మహిళ మృతి.. మరో ముగ్గురికి గాయాలు

కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త : కోవూరులోని చౌదరి పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కొడవలూరు మండలం యల్లాయపాలెం గ్రామానికి చెందిన ఓ గర్భిణి స్త్రీని నెల్లూరులోని ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని తిరిగి ఆటోలో స్వగ్రామానికి వస్తున్నారు. ఈ ఆటోలో రాజుపాలెం గ్రామానికి చెందిన ఎస్‌కే ఆయేషా(39) డ్రైవర్‌తో పాటు మరో మహిళ కూడా వెనుక కూర్చుని ఉంది. ఈ నేపథ్యంలో నెల్లూరు నుంచి కావలికి వెళ్తున్న ఆటో మార్గమధ్యంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆటో పూర్తిగా ధ్వంసం కాగా ఆటోలో ఇరుక్కున్న వారిని ఆ ప్రాంతంలో ఉన్న స్థానికులు ఎట్టకేలకు బయటకు తీసి 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి కోవూరు పోలీసులు చేరుకుని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న రాజుపాలెంకు చెందిన ఎస్‌కే ఆయేషా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. మిగిలిన ముగ్గురు తేలికపాటి గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపి కేసు నమోదు చేస్తున్నట్లు కోవూరు ఎస్సై ముత్యాలరావు తెలిపారు.

14 ఏళ్ళు ఆడపిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ రక్షణ కవచం: డాక్టర్ హరికృష్ణ

విడవలూరు, మార్చి16ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో సోమవారం 14 ఏళ్ల నిండిన ఆడపిల్లలకు హెచ్ పి వి గర్భకోశ క్యాన్సర్ నివారణకు డాక్టర్.హరికృష్ణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలందరూ గార్డసిల్ 4

వ్యాక్సిన్ ఒక డోస్ తప్పనిసరిగా వేసుకోవాలని కోరారు. ఈ వ్యాక్సిన్ ప్రభుత్వ హాస్పిటల్ లో ఉచితంగా అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. డాక్టర్. కరుణాకర్, సిబ్బంది అనిత, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

డీపీఓలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

నెల్లూరు క్రైం, మార్చి 16, ప్రభాతవార్త: అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని జిల్లా యస్.పి.అజిత వేజెండ్ల పేర్కొన్నారు.పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దృఢ సంకల్పం ఉన్న

గొప్ప వ్యక్తి, ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థతలు మూర్తీభవించిన స్వరూపమే పొట్టిశ్రీరాములని కొనియాడారు. ఇలాంటి దృఢ సంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి జన్మించిన స్థలంలో మనందరం విధులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి అని అన్నారు. ఆయన త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్. సౌజన్య, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసరావు, నెల్లూరు రూరల్, కావలి, ఆత్మకూరు, ఉమెన్ డీఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు, శ్రీధర్, వేణుగోపాల్, సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ చంద్ర మోహన్, సీఐ సుబ్బా రావు, అడ్మిన్ ఆర్ఐ హరి బాబు, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ, ఇతర సిబ్బంది పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.

అమరజీవికి నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతి కుమారి ఘన నివాళి

నెల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త -వైద్యం : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి, గ్రంథాలయం ఉద్యోగస్తులు, రీడరన్స కలిసి శ్రీ పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసి, ప్రజల గుండెల చిరస్థాయిగా నిలిచిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరిగిందని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి, 1952 డిసెంబర్ 15న ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టిశ్రీరాములు. తెలుగు ప్రజల కోసం ఆయన చేసిన ఆత్మబలిదానం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి కారణమైంది. 1901 మార్చి 16న జన్మించిన వారు ఆంధ్ర రాష్ట్ర కోసం 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేశారు అని ఆయన గుర్తు చేశారు. అటువంటి మహనీయుడికి కూటమి ప్రభుత్వం అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ రోజు ప్రారంభించడం జరిగిందని, ఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ తరుపున పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులర్పిస్తున్నామని తెలియజేశారు.

మనుబోలులో గ్యాస్ వినియోగదారులకు తప్పని తిప్పలు



మనుబోలు మార్చి 17 ప్రభాతవార్త : అవసరమైనంత గ్యాస్ నిలువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు,నాయకులు చెబుతున్నప్పటికిగ్యాస్ విషయంలో మధ్య తరగతి ప్రజలకు తిప్పలు తిప్పడంలేదు. మనుబోలు మండలంలో ప్రజలు గ్యాస్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ బుకింగ్ చేసుకుంటేనే గ్యాస్ ఇంటి దగ్గరకు వస్తుందని చెప్పడంతో ప్రజలు బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే గ్యాస్ బుక్ కావడం లేదు. మండలంలోని 20 కిలోమీటర్లు లోని గ్రామాలకు ఇదే ఒక్క ఏజన్సీ కావడంతో అందుకు ఇక్కడికే రావాల్సి న పరిస్థితి ఏర్పడింది. కానీ ఇక్కడ పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిబ్బందికి పోన్ చేసిన సమాధానం సరిగా చెప్పడం లేదని మండలంలో ప్రజలు గ్యాస్ ఏజన్సీపై మండిపడుతున్నారు. మండలంలోని ప్రజలకు ఇవ్వడానికి లేని సిలిండర్లు ప్రముఖ హోటళ్ళకు , కార్లకు, మాత్రం స్వయంగా సిబ్బందే వెళ్ళి పిల్లింగ్ చేసి అధిక మొత్తంలో తమ జేబులు నింపుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇంత జరుగుతున్నా ఇక్కడి అదికారులకు మాత్రం చలనం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా స్దాయిలో అధికారులు స్పందించి వినియోగ దారులకు సక్రమంగా గ్యాస్ సరఫరా జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో పాల్గుణమాస సోమవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను శివభక్త బృందం ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహి ంచారు. ఆలయ మాజీ చైర్మన్ సురేష్, ధర్మకర్తలు మోహన్,నాగరాజు సుకుమార్, భక్తులు ఉన్నారు.

త్యాగానికి నిలువెత్తు రూపం పొట్టి శ్రీరాములు, వారి ప్రాణత్యాగాల ఫలితమే నేటి భాషాప్రయుక్త రాష్ట్రాలు

నెల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త –వైద్యం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు కంభం విజయ రామిరెడ్డి, శాసనమండలి సభ్యులు మూదాటి రాధయ్య, మాజీ జడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, జెన్ని రమణయ్యలతో కలిసి టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు తన ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. గతంలో ఒకే రాష్ట్రంలో అనేక భాషలు మాట్లాడే పరిస్థితి ఉన్న కారణంగా పలు సమస్యలు ఎదురయ్యేవి, పొట్టి శ్రీరాములు పోరాటాలతో తెలుగు భాషా రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు. అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాటాలను జ్ఞప్తికి తెస్తూ నాడు ఎన్టీఆర్ నేడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రులుగా అనేక కార్యక్రమాలను నిర్వహించి తమ ప్రభుత్వాల పాలనలో వారికి సముచితం గౌరవం కల్పించారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల స్మారక కాంస్య విగ్రహంను అమరావతిలో ఏర్పాటు చేసి ఘన నివాలులర్పిస్తోంది కూటమి ప్రభుత్వం. తెలుగుజాతికి, సమాజానికి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన సేవలను మమనం చేసుకుంటూ, వారి దివ్యస్మృతికి నెల్లూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కోట గురుబ్రహ్మం, పీఎల్ రావు, బొల్లినేని రామారావు, ధర్మవరపు సుబ్బారావు, పనబాక భూలక్ష్మీ, డా.ఊరందూరు సురేంద్రబాబు, షేక్ రసూల్, షేక్ అమ్ములా, వరికుంట్ల(రాజా) సురేష్, సాబీర్ ఖాన్, మన్నెం పెంచల నాయుడు, నన్నే సాహెబ్, గుమ్మడిపూడి కళ్యాణ్, బీవీ లక్ష్మీ, ధర్మవరపు గణేష్, అంకయ్య, హజరత్ కుమార్‌శెట్టి, సోమిశెట్టి మధుసూదన్, ఎల్‌సీ రమణారెడ్డి, గోవిందరాజులు, నెల్లూరు మురళి, ఉప్పు భాస్కర్, సురేంద్ర, మునుస్వామి, శ్రీదేవి, పద్మమ్మ, తనూజ, ప్రమీల, ఈద శ్రీనివాసులు, వెంగయ్య, బుజ్జయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు ప్రదర్శనకు విశేష స్పందన

- విజేతలకు భారీస్థాయిలో నగదు , కప్పుల పంపిణీ రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత బాపట్ల జిల్లా ఎడ్ల జట్టు

కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త : కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని మిత్ర సీడ్స్ గోదాము సమీపంలో ఉగాది పర్వదినం సందర్భంగా గునుపాటి తులసీరామ్‌రెడ్డి మెమోరియల్ రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు ప్రదర్శనను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రనలుమూలల నుంచి 58 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సాహంగా ప్రకాశం, చీరాల, బాపట్ల జిల్లా తదితర ప్రాంతాల నుంచి కూడా రైతులు ఉత్సాహంగా రావడం జరుగుతుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ పోటీలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న గునుపాటి తులసీరామ్‌రెడ్డి మెమోరియల్ ప్రత్యేకంగా అభినందించారు.

- విజేతలు వీరే. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని మిత్రా సీడ్స్ సమీపంలో ఉగాది పర్వదినం సందర్భంగా గునుపాటి తులసీరామ్‌రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ యడ్ల ప్రదర్శన పోటీలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పోటీలలో మొదటి బహుమతిని బాపట్ల జిల్లా కంకటపాలెం గ్రామానికి చెందిన కొండేటి పద్మ,ఎడ్ల జట్టు కైవశం చేసుకుంది. విజేతకు 50 వేల నగదు భారీ కప్పు అందజేశారు. రెండో బహుమతిని చాముండేశ్వరీ సి పుడ్స్ గంగపట్నం ఎడ్ల జట్టు 30000 నగదు బహుమతిని కప్పును కైవసం చేసుకున్నారు. మూడో బహుమతిని గంగపట్నం గ్రామానికి చెందిన పంచాల మోక్షరెడ్డి ఎడ్ల జట్టు 25 వేలు నగదు బహుమతి కప్పును కైవసం చేసుకున్నారు. నాలుగో బహుమతిని ప్రకాశంజిల్లా పందిపాడు గ్రామానికి చెందిన అభయాంజనేయస్వామి ఎడ్ల జట్టు 20000 నగదు బహుమతిని,వెండి కప్పును కైవశం చేసుకున్నారు. ఐదో బహుమతిని బాపట్ల జిల్లా కంకటపాళెం గ్రామానికి చెందిన వంకాయలపాటి నారాయణ ఎడ్ల జట్టు పదివేల రూపాయాలు నగదు కప్పును కైవసం చేసుకున్నారు.. ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ పోటీలను నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ గునుపాటి తులసీరామ్‌రెడ్డి మెమోరియల్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ సీఈవో గునుపాటి ప్రసాద్‌రెడ్డి, గునుపాటి దయాకర్‌రెడ్డి, మిత్ర సీడ్స్ అధినేత గునుపాటి మిత్రా రెడ్డి, సురేష్, కాటంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బిరదవోలు భాస్కర్‌రెడ్డి, విగ్రహం విష్ణువర్ధన్ , తదితరులు ఉన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతి సందర్బంగా జనసేన ఘననివాళి

నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి అశువులు బాసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నగరంలోని స్థానిక ఆత్మకూరు బస్టాండు సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కోర్‌కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్‌లు మాట్లాడుతు తెలుగురాష్ట్రాల సాధన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులు నెల్లూరులో జన్మించటం గర్వకారణమన్నారు.తెలుగు రాష్ట్రాల సాధనతోపాటూ స్వతంత్ర పోరాటాల్లోకూడా పాల్గొని అనేక ఉద్యమాలు సాగించిన ఘనత పొట్టి శ్రీరాములుకు దక్కుతుందన్నారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కుడా పార్టీ కార్యక్రమాల్లో గానీ కూటమి ప్రభుత్వ కార్యక్రమాల్లో గానీ పొట్టి శ్రీరాములు అంశం లేకుండా మాట్లాడరని గుర్తుచేశారు. అంతటి మహనీయుని ఆశయ సాధన కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పప్పు నారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, బాలు, నరహరి, పవన్‌యాదవ్, గజరాజు, శాంతికల , నందిని, గుర్రం కిషోర్‌బాబు, నందిని, తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఎమ్మెల్సీ ఘననివాళి

నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని స్థానిక రాంజీ నగర్‌లోని వైకాపా నగర కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు ఆంధ్రరాష్ట్ర అవరతణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్షలు చేసి ప్రాణాలు అర్పించారని, ఆయన త్యాగ ఫలితంగానే నేడు ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలుగువారు అందరూ గర్వించదగిన నేతల్లో పొట్టి శ్రీరాములు ముందు వరుసలో ఉంటారని, ఆ మహనీయుని ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. అనంతరం ఆర్యవైశ్య నేతలు కూడా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కామాక్షి దేవి,శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు మంచి కంటి శ్రీనివాసులు, చీదెళ్ల కిషన్, నారాయణరెడ్డి,సగిలి జయరామిరెడ్డి, ఉమా, కొండయ్య వెంకటేశ్వర్లు, పెంచలయ్య, మీరా తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళులు అర్పించిన ఇంతియాజ్

నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని స్థానిక ఆత్మకూరు బస్టాండు సెంటర్‌లోని పొట్ట శ్రీరాములు విగ్రహానికి మదీన గ్రూప్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ నేత షేక్ .ఇంతియాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఆంధ్రరాష్ట్ర అవరతణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్షలు చేసి ప్రాణాలు అర్పించారని, ఆయన త్యాగ ఫలితంగానే నేడు ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలుగువారు అందరూ గర్వించదగిన నేతల్లో పొట్టి శ్రీరాములు ముందు వరుసలో ఉంటారని, ఆ మహనీయుని ఆశయసాధన కోసం అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేశం నేతలు, మదీనా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం మరువలేనిది: ఇంచార్జి ఆర్డీవో సత్యనారాయణ



గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని గూడూరు ఇంచార్జి ఆర్డీవో సత్య నారాయణ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఇంచార్జి ఆర్డిఓ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అనేక పోరాటాలు చేసి చివరకు ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఆయనను స్మరించుకుంటూ అమరావతిలో అతిపెద్ద కాంస్య విగ్రహం నేడు ప్రారంభించడం జరిగిందని వెల్లడించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పోరేషన్‌లో ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 16 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులుర్పించారు. నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కోసం 58రోజులు నిరాహారదీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగానికి గుర్తింపుగా తెలుగు ప్రజలు ఈ జయంతిని ప్రతి ఏడాది మార్చి 16న జరుపుకొంటారని తెలిపారు. 1952 డిసెంబర్ 15న అమరణ నిరాహారదీక్షతో అమరజీవి అయ్యారని ఆయన త్యాగాలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో శ్రీపొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా 58అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని మేయర్ తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరులో ఆపరేషన్ వజ్రాపహార్

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని చింపిరి నాయుడు కాలువ కట్ట ప్రాంతంలో ఆపరేషన్ వజ్రాపహార్‌లో భాగంగా కార్డెన్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో పట్టణ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం వజ్ర ప్రహార్ అని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు 150 ఇళ్లను, తనిఖీ చేశారు. అలాగే వాహనాల తనిఖీల్లో సరైన పత్రాలు లేని 5 బైక్‌లు, ఒక ఆటోను గుర్తించారు. పాత కేసుల్లో ఉన్న ఒక వ్యక్తిని విచారించి, భవిష్యత్తులో సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు రోడ్ సేఫ్టీ, ప్రాపర్టీ నేరాలు మరియు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టేందుకు ఆపరేషన్ వజ్రప్రహార్ కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

టిపిడి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు

చిల్లకూరు, మార్చి 16, ప్రభాతవార్త చిల్లకూరులోని జ్యోతి వే బ్రిడ్జ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సోమవారం మండలంలోని కమ్మవారిపాలెం గ్రామం నుండి సర్పంచ్ చిట్టేటి నారాయణ, ఏరూరు గ్రామం నుండి పిఎసిఎస్ మాజీ చైర్మన్ చేవూరు నాగరాజు, ఎంపీటీసీ చేవూరు మాధవి, తిమ్మనగారిపాలెంగ్రామం నుండి సర్పంచ్ గిద్దలూరు సుమలత ఈ మూడు గ్రామాల నుండి సుమారు 300 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెంచలకోన ఆలయ మాజీ చైర్మన్ తానంకి నానాజీ, శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చి చిల్లకూరు మండలంలో సుమారు 300 మంది పైగా వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేయడం జరిగిందన్నారు. వీరిని తమ సొంత కుటుంబ సభ్యులు లాగా చూసుకోవడం జరుగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయాలను అందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభి రామిరెడ్డి, చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్ర రెడ్డి, 7వ క్లస్టర్ ఇంచార్జి పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్నం మునిశేఖర్ గౌడ్, సర్పంచ్ సతీష్ రెడ్డి, చాకిరి యస్వంత్, సి.ఏ రామచంద్ర రావు, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ఉదయగిరి, మార్చి 16, ప్రభాతవార్త పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గాజుల బాబు ఉదయగిరి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి మరికొంత మందికి సోమవారం రంజాన్ తోఫా అందజేశారు. చీరలు షామియా ఇతర సామాగ్రి అందజేశారు. ప్రతినిత్యం మన అందరి కోసం పారిశుధ్య కార్మికులు శ్రమిస్తూ ఉంటాన అలాంటి వాఇకి రంజాన్ తోఫా ఇవ్వాలని నిర్ణయించుకుని అనుకున్నది తడువుగా పారిశుధ్య కార్మికులకు వారితో పాటు మరికొంత మందికి ఈ తోఫా అందించడం జరిగిందని, ఉదయగిరి పట్టణ అధ్యక్షులు గాజుల బాబు అన్నారు. పట్టణ తెలుగుదేశం నాయకులు రామయ్య, లక్ష్మయ్య, ఆలూరి అంకయ్య, ఆలూరి జ్యోతి, బాబు హైరర్స్ పాల్గొన్నారు.

రెవెన్యూ క్లినిక్లను పరిశీలించిన కలెక్టర్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 16, ప్రభాతవార్త తిక్కన భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ క్లినిక్ లో వున్న కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పనితీరును కలెక్టర్ పరిశీలించారు. సెక్షన్ హెడ్లైన తహసిల్దార్లకు పలు సూచనలు చేశారు ఫిర్యాదు దారులు ఎక్కువ సేపు నిలబడకుండా వారికి అవసరమైన అన్ని పనులను సజావగా చేయాలని అన్నారు.

అమరజీవి చూపిన మార్గంలో పయనించాలి - కావలి ఆర్డిఓ రాజశేఖర్



కావలి, మార్చి16, ప్రభాతవార్త: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలని కావలి ఆర్డిఓ ఎం.రాజశేఖర్ తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి అమరుడైన మహానేత శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జ యంతి సందర్భంగా సోమ వారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన చేసిన త్యాగాలను స్మరిస్తూ సేవలను కొనియా దారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

కోట పట్టణ అభివృద్ధికి ఎంపిటిసి షంషుద్దిన్ బాటలు

కోట, మార్చి 16 ప్రభాతవార్త గత స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున కోట బిట్-3 ఎంపిటిసిగా షేక్ షంషుద్దిన్ విజయం సాధించారు. ఆ నాటి వైసీపీ ప్రభుత్వంలో ప్రజావ్యతిరేక పాలనపై తనదైన శైలిలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి శభాష్ అనిపించుకున్నారు. కోటలోని ఆకుతోట వీధిలో మురికి కాలువ శుభ్రం చేయడంలో అధికారుల నిర్లక్ష్యవైఖరికి నిరసనగా ఆ కాలువ వద్దనే నిరాహారదీక్ష చేపట్టారు. అధికారులు స్పందించి ఆ సమస్యను వెంటనే పరిష్కరించారు. ఆర్టీసీ ప్రాంగణంలో ఉన్న గదులు విషయమై నిజం గెలవాలన్న నినాదంతో అధికారులతో పోరాటం చేసి ఆ గదుల నిర్వాహకుల నుంచి 23 లక్షల రూపాయలు పంచాయతీకి ఆదాయం వచ్చేలా చేశారు. అనంతరం 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సహకారంతో తన సెగ్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టారు. ఎన్‌సిఆర్ నగర్‌లో రూ.10 లక్షలు వ్యయంతో సిమెంటు రోడ్లు వేయించారు. రవినగర్‌లో డ్రైనేజి, అరుంధతీయవాడలో డ్రైనేజి పనులు పూర్తి చేయించారు. శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ వద్ద గిరిజనులకు ఫిష్ మార్కెట్ నిర్మించారు. తహశీల్దార్ కార్యాలయానికి ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. అక్కడ ప్రజలకు మరుగుదొడ్లు నిర్మింపచేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మరుగుదొడ్లను మరమ్మతులు చేయించారు. శ్యామసుందరపురంలో ఓవం హెడ్ ట్యాంక్‌ను గురించి పట్టించుకోకపోవడంతో అక్కడ శుభ్రం చేయించి శుద్ధి జలాలు వచ్చేటట్లు చర్యలు చేపట్టారు.తండ్రి బాటలో తనయుడు ఆ నాటి పిసిసి సభ్యుడు, నెల్లూరు జడ్పి కోఆప్షన్ సభ్యులు షేక్ వీనస్‌బాషా రాజకీయ వారసుడు షంషుద్దిన్ చిన్నతనంలోనే రాజకీయరంగంలోకి ప్రవేశించి తన సెగ్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులు పూర్తి చేయించి ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. పిసిసి సభ్యుడు వీనస్‌బాషా ఆ నాటి దివంగత మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డికి కుడిభుజంగా ఉంటూ వచ్చారు. తదుపరి మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి సహకారంతో కోటలో షాదీమంజిల్, 30 పడకల ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేశారు. తండ్రి బాటలోనే రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మళ్లీతనను ఆశీర్వదిస్తే సెగ్మెంట్ పరిధిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని షంషుద్దిన్ 'ప్రభాతవార్త'కు తెలిపారు.

మౌనమే ఆయన మంత్రం ప్రశ్నించడమే ఆయన తత్వం

కావలి, మార్చి 16 ప్రభాతవార్త : తన ప్రాణాన్నే ప ణంగా పెట్టి తెలుగుజాతికి ఆస్తిత్వాన్ని ఇచ్చి మ హో న్నత మైన వ్యక్తి అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు అని మౌనమే ఆయన మంత్రం అన్ని ప్రశ్నించడమే ఆ య న తత్వం అని ప్రజావైద్యులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ డాక్టర్ ఎస్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. స్థాని క స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్‌కె.బాష ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు ప్రజావైద్య శాలలో వివిధ స్వచ్ఛందసంస్థల బాధ్యులు పాల్గొని సోమవారం పొట్టిశ్రీరాములు 125 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాకటర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాల కోసం తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58రోజులు నిరాహారదీక్ష చేపట్టి ప్రాణదానం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఈయన జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమరావతిలో 58అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతషకరమన్నారు. ఈయన చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సచ్చందసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో శ్రీపొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

కావలి, మార్చి 16 ప్రభాతవార్త : తెలుగుబాషా, సంయుక్త రాష్ట్ర సాదన కోసం అమరణ నిరాహారదీక్ష చేసి తన జీవితాన్ని తెలుగు ప్రజల కోసం త్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని స్థానిక వైకాపా నేతలు తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారి నివాసం వద్ద పార్టీ కార్యాలయంలో సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి నేతలు కనమర్లపూడి వెంకటనారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, జడ్పిటిసి జంపాని రాఘవులు,కుందుర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం కోసం శ్రీరాములుచేసిన త్యాగాలను మరువరానివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు వాయుల తిరుపతి, కనపర్తి రాజు, వెంకటరమేష్, బొగ్గవరపు సత్య, అన్నపూర్ణ శ్రీను, పరుసు మాల్యాద్రి షేక్ పార్థు పలువరు ఆర్యవైశ్యప్రముఖులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అబియాన్ కార్యక్రమం

కావలి, మార్చి 16 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరన్‌కుమార్ పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణమహాబియాన్ కార్యక్రమం ఎస్ఎంకె కన్వన్షన్ హాలులో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం, కార్యరర్తలకు దిశా నిర్దేశంపై చర్చ జరిగింది. ఈ శిక్షణలో పట్టణ కార్యకర్తలకు, నాయకులకు ఏడు కీలక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. బిజెపి సైద్దాంతిక పునాది పార్టీ చరిత్ర కార్యనిర్వాహణ పద్దతులు క్షేత్రస్థాయి బలోపేతం బూత్‌స్థాయి నిర్వహణ వంటివి రాబోయే రోజుల్లో చేపట్టబోయే పార్టీ కార్యక్రమాలు తదితర విషయలు గురించి చర్చించడం జరిగింది. మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారుబోయిన శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. టెలికం అడ్వయిజరీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాదికారి సివిసి సత్యం, మాజీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో మృతి చెందిన యానాదులను ఆదుకోవాలి

కావలి, మార్చి 16 ప్రభాతవార్త : వీరేపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన యనాదులను ఆదుకోవాలని దళిత సంఘర్షన సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఏరియా వైద్యశాలలో తీవ్ర గాయాలుపాలై చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించి మాట్లాడారు. వీరుపల్లి వద్ద ఆటోలో వీరేపల్లి నుంచి తెట్టుకు కూలిపనుల నిమిత్తం వెలుతున్న ఆటోను కారు ఢీకొన్న విషయం తెలిసిందే.ఇద్దరు మృతి చెందగా యాకసిరి నాగేశ్వర్‌రావు పొట్లూరు పోలయ్య చేవూరు మహేష్‌లు గాయలు నెల్లూరు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. చికిత్సలు పొందుతున్నవారికి ఒకొక్కరికి రూ.2లక్షలు ఇవ్వాలని ఆయనడిమాండ్ చేశారు. చనిపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని కరారు.యనాదిసంఘం జిల్లా అధ్యక్షరాలు బాపట్లసత్యవతమ్మ, పొల్లూరుకీర్తి,వీరేపల్లి యనాదులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ మంత్రి కాకాణి

పొదలకూరు, మార్చి 16, ప్రభాతవార్త పొదలకూరు మండల కేంద్రంలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫార్ విందులో మాజీ మంత్రి ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందుకు ఆహ్వానించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వైసిపి జిల్లా ముస్లిం మైనారిటీ విభాగం సెక్రటరీ అంజద్ భాషా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మాజీ మంత్రి కాకాణికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ మానవాళి మనుగడకు అవసరమైన దయ, దానం, ధర్మం, క్రమశిక్షణ, లాంటి ఎన్నో మంచి గుణాలను రంజాన్ మాసం మనలను అనుసరింపజేస్తుందన్నారు. ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ మాసంలో, ముస్లిం మత పెద్దలు, ముస్లిం కుటుంబాలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ముస్లిం కుటుంబాలు అల్లాదయతో ఎల్లవేళలా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నానన్నారు. ముస్లిం కుటుంబాల అభ్యున్నతికి శాసన సభ్యునిగా, మంత్రిగా, నా శక్తి మేరా కృషి చేశానన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ముస్లింల స్మశాన వాటికను అభివృద్ధి చేశాం, ముస్లిం పెద్దల కోరిక మేరకు, ప్రహరీ గోడ నిర్మించి, అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. మండల కేంద్రంలోని షాదీ మంజిల్‌ను జిల్లా పరిషత్ చైర్మన్‌గా నిర్మిస్తే, తిరిగి మంత్రిగా దానిని పునర్ నిర్మించే అవకాశం నాకే కలిగిందన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వకంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.